క్లుప్తంగా

వితరణ



క్లబ్ ప్రతినిధులకు నగదు అందజేస్తున్న దాత రవికిరణ్

చీపురుపల్లి: పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకం నిర్వహణకు గరివిడికి చెందిన పి.రవికిరణ్ రూ.5 వేల ఆర్థిక సహకారం అందజేశారు. ఈ మేరకు లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎస్. రాధా కృష్ణ, కె. వెంకటేష్, ఎస్వీ దుర్గారావులకు బుధవారం నగదు అందజేశారు. దాత తన తండ్రి అప్పారావు జ్ఞాపకార్థం నగదు అందజేశాడని క్లబ్ ప్రతినిధులు తెలిపారు.

వైఎస్సార్‌సీపీకి ఎస్సీ, ఎస్టీల మద్దతు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు లక్ష్మణరావు

గుర్ల: ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలందరూ వైఎస్సార్‌సీపీకి మద్దతివ్వాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు రేగిడి లక్ష్మణరావు కోరారు. బుధవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా బొత్స సత్యనారాయణను, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గిడిజాల శ్రీనివాసరావు, బిల్లాన ఆదినారాయణ, లోగిస సురేష్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



డి.కె.పర్తిలో ఓటర్లతో మాట్లాడుతున్న ఎన్నికల అధికారులు

గంట్యాడ: మండలంలోని దిగువ కొండపర్తి(డి.కె.పర్తి), అడ్డతీగ పోలింగ్ కేంద్రాలను ఎన్నికల పరిశీలకులు హనీష్ చాబ్రా, సచింద్ర పాటిల్ బుధవారం సందర్శించారు. కేంద్రాల్లో వసతులను పరిశీలించి, ఎన్నికల సిబ్బందికి పలుసూచనలు చేశారు. ఆయా గ్రామాల ప్రజలతో మాట్లా డుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. అధికారుల వెంట ఆర్‌ఐ హరిప్రియ, వి.తారకరామారావు ఉన్నారు.

మజ్జిగ పంపిణీ



ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేస్తున్న వాసవి క్లబ్ సభ్యులు

జామి: మే డే సందర్భంగా మండలంలోని జాగరం జంక్షన్ వద్ద వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పాదచారులు, ప్రయాణికులు, వాహనచోదకులకు బుధవారం మజ్జిగ పంపిణీ చేశారు. క్లబ్ మండల అధ్యక్షుడు యిండుపూరి ప్రసాద్ మాట్లాడుతూ కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరూ కార్మికులేనని అన్నారు. క్లబ్ సభ్యుల సహకారంతో సేవ కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు.క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

పెన్షన్ ఇవ్వరా... ఇదేందయ్యా..!



పురిటిపెంట సచివాలయ సిబ్బందిని పెన్షన్ డబ్బులు అడుగుతున్న రమణమ్మ

గజపతినగరం రూరల్: గడిచిన రెండు నెలలుగా పింఛన్ల కోసం ఇబ్బందులు తప్పడం లేదు.. గతంలో ఒకటో తేదీనే ఇంటికి వలంటీర్ వచ్చి పింఛన్ ఇచ్చేవాడు... ఇప్పుడు ఎక్కడిస్తారో తెలియని పరిస్థితి నెలకొందంటూ పురిటిపెంట గ్రామానికి చెందిన బడుగొంటి రమణమ్మ అనే వితంతువు సచివాలయ సిబ్బందికి గోడు వినిపించింది. ఆమె విశాఖలోని బంధువుల ఇంట్లో ఉంటూ.. పింఛన్ కోసం ఎప్పటివలే పురిటిపెంట గ్రామ సచివాలయానికి వచ్చింది. పింఛన్ కోసం వాకబు చేయగా.. నేరుగా బ్యాంకు ఖాతాలోనే రెండు మూడు రోజుల్లో పింఛన్ పడుతుందని సిబ్బంది చెప్పడంతో ఒక్కసారి గా ఏడుపు ముఖం పెట్టేసింది. ఇదేం విడ్డూరం బాబూ ప్రతినెలా 1వ తేదీన ఇలా రాగానే అలా పెన్షన్ ఇచ్చేసేవారు.. ఇప్పుడేమో మూడు రోజులు పడుతుందని చెబుతున్నారు.. అప్పటి దాక ఎలా బతికేది అంటూ నిట్టూర్చింది. పింఛ న్ దారులను ఇబ్బంది పెట్టిన వారికి మా ఉసు రు తగులుతుందంటూ శాపనార్థాలు పెట్టింది. జగన్ తమ్ముడు మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే మాలాంటి వారికి ఇలాంటి ఇబ్బందులు ఉండవని పేర్కొంది.

వెన్నుపోటు బాబును నమ్మవద్దు

- పిల్లను ఇచ్చిన మామకే వెన్ను పోటు పొడిచిన వ్యక్తి చంద్రబాబు
- రుణమాఫీ పేరుతో 2014లో రైతులు, మహిళలకు వెన్నుపోటు పొడిచాడు
- మళ్లీ బూటకపు హామీలు ఇస్తున్నారు
- మాట తప్పని వ్యక్తి సీఎం జగన్‌ని ఆశీర్వదించండి
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ సురేష్‌బాబు



రామవరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

గంట్యాడ: పిల్లను ఇచ్చి పెళ్లి చేసిన మామకే వెన్నుపోటు పొడిచి అధికారం లాక్కున్న చంద్రబాబుకు ప్రజలకు వెన్నుపోటు పొడవడం పెద్ద విషయమేమీ కాదని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు అన్నారు. మండలంలోని గొడియాడ, రామవరం గ్రామాల్లో బుధవారం రాత్రి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులు వారికి ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అప్పలనరసయ్య మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో 600 పైచిలుకు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు వాటిలో ఏఒక్కటీ పూర్తిస్థాయిలో అమలు చేయకుండా అన్ని వర్గాలకూ వెన్నుపోటు పొడిచారని గుర్తు చేశారు. వ్యవసాయ,డ్వాక్రా సంఘాల రుణాలను మాఫీ చేస్తానని హామీఇచ్చి,మాఫీ చేయకుండా రైతులను, మహిళలను మోసం చేశారన్నారు. పేదలు ఇళ్లు కట్టుకునేందుకు మూడుసెంట్ల స్థలం ఇచ్చి ఉచితంగా ఇల్లు కట్టిస్తామని, ఇంటికో ఉద్యోగం, ఉద్యోగం లేని వారికి నిరుద్యోగ భృతి ఇస్తామని ఇలా వందల హామీలు ఇచ్చారని, ఒక్కటైనా నెరవేర్చారా అని ప్రజ లను ప్రశ్నించారు. దోచుకోవడం, దాచుకోవడం అన్న రీతిలోనే పాలన సాగించారని ఆరోపించారు. ఎలాగైనా అధికారం దక్కించుకోవాలనే ఉద్దేశంతో అది చేస్తాం, ఇది చేస్తాం అంటూ 2014 లో మాదిరిగానే మళ్లీ మోసం చేసేందుకు చంద్రబాబు అలవికాని హామీలు ఇస్తున్నారని, వారి మాయమాటలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు.



సభకు హాజరైన ప్రజలు

అవినీతి రహిత పాలన అందించాం

2019 ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీల్లో 99 శాతం సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారని ఎమ్మెల్యే అప్పలనరసయ్య తెలిపారు. పార్టీలకతీతంగా అర్హులందరికీ పారదర్శకంగా పథకాలు మంజూరు చేశామని, అవినీతి రహిత పాలన అందించామని చెప్పారు. నాడు–నేడులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దామని, ఫ్యామిలీ డాక్టర్, ఆరోగ్య సురక్ష కార్యక్రమాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు ఇళ్ల వద్దే అందించామని పేర్కొన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలు, రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఎరువులు, విత్తనాలు గ్రామాల్లోనే అందిస్తున్నామని వివరించారు. మాట ఇస్తే తప్పని వ్యక్తి సీఎం జగన్‌ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. సంక్షేమ, అభివృద్ధి పాలన కొనసాగాలంటే సీఎంగా జగన్ కొనసాగాల్సిన అవసరం ఉందని, ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా తనను, విజయనగరం ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్,ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు,పార్టీ మండల అధ్యక్షుడు జాగరపు అప్పారావు, జేసీఎస్ కన్వీనర్ రామసూర్యం, సర్పంచ్ పీరుబండి పద్మావతి, నాయకులు అప్పలనాయుడు, సీతారామరాజు, కబీర్, తది తరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పాలనకు మద్దతివ్వండి



బలిఘట్టాం గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



నిమ్మలపాలెంలో ఎమ్మెల్యే కడుబండికి హారతులు పడుతున్న మహిళలు

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

కొత్తవలస: ప్రజాసంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యత ఇస్తూ పాలన సాగించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి అంతా మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ప్రజల ను కోరారు. మండలంలోని అడ్డూరువానిపాలెం, నిమ్మలపాలెం ,బలిఘట్టాం, కొత్తసుంకరపాలెం,కంటకాపల్లి, కొత్తూరు గ్రామాల్లో బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, డాక్ట ర్ మధు దంపతులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే దంపతులకు ఆయా గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు.మహిళలు హారతులు పట్టారు. ఈసందర్భంగా ప్రచార సభల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీల పేరుతో వివక్ష చూపకుండా అర్హులందరికీ పథకాలు, పేదలకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేశామని చెప్పారు.

మరో మారు అవకాశం ఇవ్వండి...
మరింత అభివృద్ధి చేస్తాం..

గ్రా మాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచడంతో పాటు నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశానని, మరో అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఎస్.కోట నియోజకవర్గాన్ని టీడీపీ మాజీ ఎమ్మెల్యే లలితకుమారి కుటుంబం సుమారు 40 ఏళ్లు పరిపాలించినా కనీస అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో కనివినీ ఎరుగని రీతిలో సంక్షేమం, అభివృద్ధి జరిగిందన్నారు. ఈనెల13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి విశాఖపట్నం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీలక్ష్మిని, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను గెలింపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఎంపీపీ ఎన్.గోపమ్మ, జెడ్పీటీసీ ఎన్. శ్రీదేవి, కొత్తవలస పీఏసీఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ, కొత్తవలస మేజర్ పంచాయతీ సర్పంచ్ ఎం. రామస్వామి, నాయకులు చెల్లయ్య,నాయు డు, శ్రీనివాసరావు, రామకృష్ణ, బంగారునాయుడు, మదీన అప్పలరమణ, ఆతవ రమేష్ పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

చీపురుపల్లి రూరల్ (గరివిడి): గరివిడి మండలంలోని అర్తమూరు సచివాలయం పరిధిలో విధులు నిర్వహిస్తున్న వలంటీర్లు బుధవారం రాజీనామా చేశారు. ఈ సంద ర్భంగా రాజీనామా పత్రాలను సచివాలయ కార్యదర్శి చిరంజీవికి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, నిరుద్యోగులుగా ఉన్న తమకు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి వలంటీర్లుగా అవకాశం కల్పించారన్నారు. నిస్వార్థంగా సేవలందిస్తున్న తమపై చంద్రబాబునాయుడు తప్పుడు ఆరోపణలు చేయడంతో రాజీనామా చేశామని చెప్పారు.

28 మంది..

మెరకముడిదాం: మండల కేంద్రంలోని సచివాలయం పరిధిలో ఉన్న 28 మంది వలంటీర్లు బుధవారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన న్నకు తోడుగా ఉండాలనే లక్ష్యంతో రాజీనామాలు చేశామన్నారు.

బొండపల్లి, గంట్యాడ మండలాల్లో 26 మంది..

బొండపల్లి/గంట్యాడ: బొండపల్లి మండలంలోని గరుడుబిల్లి గ్రామ సచివాలయం పరిధిలో 12 మంది వలంటీర్లు బుధవారం తమ రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శి కె.ఎర్రినాయుడుకు బుధవారం అందజేశారు. అలాగే గంట్యాడ మండలంలోని పెదవేమలి గ్రామ వలంటీర్లు 14 మంది రాజీనామా చేశారు. ఇంత వరకు నిబంధనల కారణంగా వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి తరఫున తాము ప్రచారాల్లో పాల్గొన లేకపోయామని, ఇకపై వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు.



మెరకముడిదాం: రాజీనామా పత్రాలను సచివాలయ కార్యధర్శికి అందజేస్తున్న మెరకముడిదాం సచివాలయ పరిధి వలంటీర్లు

వేసవి క్రీడా శిబిరం ప్రారంభం



మాట్లాడుతున్న కోచ్ శ్రీరాములు

శృంగవరపుకోట: స్థానిక కేంబ్రిడ్జ్ నారాయణ పాఠశాలలో సమ్మర్ షటిల్ క్యాంప్ బుధవారం ఉదయం ప్రారంభ మైందని చీఫ్‌కోచ్ పి.శ్రీరాములు తెలిపారు. శిబిరంలో 7 నుంచి 15 ఏళ్ల మధ్య ఉన్న బాల,బాలికలకు కోచింగ్ ఇవ్వనున్నామని, తొలి రోజు 37 మంది శిబిరానికి హాజరయ్యారన్నారు. క్రీడాకారులకు ఉదయం పాలు, గుడ్డు, సాయంత్రం నిమ్మరసం, గ్లూకోజ్ ఇస్తామని చెప్పారు. కార్యక్రమంలో కోచ్‌లు మహ్మద్ ఖలీలుల్లా, శివకుమార్, బి.హారిక, పి.మౌనిక పాల్గొన్నారు.

మాటకు కట్టుబడే జగనన్నను గెలిపించండి..

ప్రచార పర్వం

ప్రజలను దగా చేసే ప్రతిపక్ష నాయకులు ఓ పక్క.. ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలన్నీ నెరవేర్చే జగన్‌మోహన్‌రెడ్డి మరోపక్క ఉన్నారు.. బరిలో నిలిచిన అభ్యర్థులు, వారి మద్దతుదారులు విస్తృతంగా ప్రచా రాలు నిర్వహిస్తున్నారు. ప్రతిపక్షాల ప్రచారాలకు ప్రజలు ముఖం చాటేస్తుండగా.. వైఎస్సార్‌సీపీ మద్దతుదారులకు ప్రజలు ఘనస్వాగతం పలుకుతూ, మద్దతు తెలియజేస్తున్నా రు. విజ్ఞులైన ఓటర్లు తెలివిగా వ్యవహరించి వైఎస్సార్‌సీపీకి మద్దతివ్వాలని ఆ పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు చీపురుపల్లి, గజపతినగరం, ఎస్.కోట నియోజకవర్గాల ఎమ్మెల్యే అభ్యర్థు లు బొత్స సత్యనారాయణ, బొత్స అప్పలనరసయ్య, కడుబండి శ్రీనివాసరావు, విజయనగరం, విశాఖ ఎంపీ అభ్యర్థులు బెల్లాన చంద్రశేఖర్, బొత్స ఝాన్సీ లక్ష్మి తరఫున పలు గ్రామాల్లో బుధవారం ప్రచారం నిర్వహించారు. – సాక్షి, నెట్‌వర్క్



లక్కవరపుకోట: కొట్యాడలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు భార్య డాక్టర్ మధు, జెడ్పీటీసీ వరలక్ష్మి



చీపురుపల్లి: కరకాంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, తదితరులు



మెరకముడిదాం: గోపన్నవలసలో ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ సోదరి సంగంరెడ్డి వెంకటలక్ష్మి, తదితరులు



శృంగవరపుకోట: సీతంపేటలో ఇంటింట ప్రచారం చేస్తున్న జీసీసీ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి, తదితరులు



గుర్ల: వల్లాపురంలో ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని ఉపాధి వేతనదారులను అభ్యర్థిస్తున్న కె.వి.సూర్యనారాయణరాజు, తదితరులు



చీపురుపల్లి రూరల్: గరివిడిలో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, తదితరులు



గంట్యాడ: నందాంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ నరసింహమూర్తి, జైహింద్‌కుమార్



బొండపల్లి: గరుడుబిల్లిలో మాట్లాడుతున్న ఎంపీపీ చలంనాయుడు



గజపతినగరం: పురిటిపెంట న్యూకాలనీలో ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య తనయుడు సాయి గురునాయుడుకు స్వాగతం పలుకుతున్నస్థానికులు



దత్తిరాజేరు: ఎస్.చింతలవలసలో మాట్లాడుతున్న ఎంపీపీ గేదెల సింహాద్రిఅప్పలనాయుడు



వేపాడ: వీలుపర్తిలో ఇంటింట ప్రచారం చేస్తున్న డీసీసీబీ చైర్మన్ చినరామునాయుడు, తదితరులు

• ఘనంగా మే డే



శృంగవరపుకోట: ఎస్.కోటలో మేడే వేడుకలు నిర్వహిస్తున్న సీపీఐ నేతలు

ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని(మే డే) గజపతినగరం, ఎస్.కోట, చీపురుపల్లి నియోజకవర్గాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్మిక సంఘాల కార్యాలయాల వద్ద నాయకులు ఎర్ర జెండాలను ఎగురవేశారు. పలు చోట్ల ర్యాలీలు నిర్వహించారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు సమష్టిగా పోరాడదామని నాయకులు పిలుపునిచ్చారు. కొత్తవలస జూనియర్ సివిల్ కోర్టులో నిర్వహించిన వేడుకల్లో జడ్జి విజయ్‌చంద్ర పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



కొత్తవలస: కొత్తవలస కోర్టు వద్ద మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి విజయ్‌చంద్ర



గజపతినగరం: కార్మిక చట్టాలపై గజపతినగరంలో అవగాహన కల్పిస్తున్న న్యాయవాదులు



లక్కవరపుకోట: ఎల్.కోటలో ఎర్ర జెండాను ఎగురవేస్తున్న కార్మికులు,సీఐటీయూ నాయకులు



కొత్తవలస: కొత్తవలసలో వేడుకలు నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకుడు అప్పారావు కార్మికులు



వేపాడ: సోంపురం క్వారీ కూడలిలో వేడుకలు నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు,కార్మికులు



గజపతినగరం: గజపతినగరంలో ఎర్ర జెండాను ఎగుర వేస్తున్న సీఐటీయూ నాయకులు



చీపురుపల్లిరూరల్: గరివిడి సీఐటీయూ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న నాయకులు

ఎన్నికల సిబ్బందికి శిక్షణ

గజపతినగరం రూరల్: ఎన్నికల విధులపై పీఓ, ఏపీఓలకు మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో బుధవారం శిక్షణ ఇచ్చారు. అధికారులకు ఆర్‌ఓ సూర్యకళ పలు సూచనలు చేశారు.ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ సక్రమంగా నిర్వహించాలన్నారు. సమస్యాత్మక గ్రామాలను గుర్తించామని, అక్కడ ప్రశాంత పోలింగ్‌కు పోలీసుల సహకారం ఉంటుందన్నారు.తహసీల్దార్ రమేష్, తదితరులు పాల్గొన్నారు



పీఓ, ఏపీఓలకు శిక్షణ ఇస్తున్న ఆర్‌ఓ సూర్యకళ

వైఎస్సార్‌సీపీలో చేరికలు

బొండపల్లి: మండలంలోని ఎం.కొత్తవలస గ్రామానికి చెందిన పది కుటుంబాలు టీడీపీని వీడి గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య సమక్షంలో బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఎమ్మెల్యే విజయనగరంలోని తన నివాసంలో వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కొవ్వాడ బాలరాజు, రాంబాబు, కోరాడ సత్యనారాయణ, కోరాడ భాస్కరరావు, మజ్జి సత్యం అప్పలనాయుడు, పాండ్రంకి గణపతి, పాండ్రంకి చక్రదరరావు, పాండ్రంకి కృష్ణ, కొవ్వాడ తాత, కొవ్వాడ సత్తిబాబు కుటుంబాలు ఉన్నాయి.కార్యక్రమంలో గ్రామ వైఎ స్సార్‌సీపీ నాయకులు కోరాడ సత్యనారాయణ, కర్రోతు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.



బొండపల్లి: పార్టీలో చేరిన ఎం.కొత్తవలస గ్రామస్తులతో ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య

పాతబగ్గాం నుంచి...

గజపతినగరం: మండలంలోని పాతబగ్గాం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు సుంకర ప్రభాకరరావు, సంగంరెడ్డి పాపినాయుడు ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య సమక్షంలో బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు పప్పల గురునాయుడు,మంత్రి సూర్యం,బెల్లాన త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

గజపతినగరం రూరల్: ఈనెల13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని నియోజకవర్గ ఎన్నికల అధికారి(ఆర్‌ఓ), విజయనగరం ఆర్డీఓ సూర్యకళ తెలిపారు. మండ ల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. పోలింగ్‌రోజు అత్య వసర సేవల విధులకు హాజరయ్యే వారు తమ ఓటు హక్కును ముందస్తుగానే వినియోగించుకు నేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిదని చెప్పారు. ముందస్తు ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న సిబ్బంది కోసం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలి పారు. హోమ్ ఓటింగ్‌కు సంబంధించిన ఓటర్ల జాబితాను పోటీలో ఉన్న ఎమ్మెల్యే అభ్యర్థులకు అందించాలని ఎన్నికల అధికారులను ఆదేశించామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని 60 శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ చేయనున్నామని చెప్పారు. ఓటర్లకు స్లిప్పుల పంపిణీ చేయాలని సిబ్బందికి ఆదేశించామని, ఈ ప్రక్రియను నోడల్ అధికారి పర్యవేక్షిస్తారని తెలిపారు. నియోజకవర్గంలో ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తిచేయాల్సి ఉందని, ఈవీఎంల పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. తహసీల్దార్ రమేష్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ కోసం ఇప్పటి వరకు 2,270 దరఖాస్తులు వచ్చాయన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.



మాట్లాడుతున్న ఆర్‌ఓ సూర్యకళ, తహసీల్దార్ రమేష్